క్లుప్తంగా

పేటలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



నాదెండ్ల: గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో మూడు రోజులు పాటూ జరిగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో 2324 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. తొలిరోజు ఆదివారం పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు, మైక్రో అబ్జర్వర్లు 1489 మందికి గాను 1219 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. రెండో రోజు సోమవారం పోలీసులు, ఇతర జిల్లాల్లో విధులు నిర్వహించే వారు 645 మంది, మూడో రోజు మంగళవారం అత్యవసర సర్వీసులు, డ్రైవర్లు, ఫోటో కెమెరా మెన్లు, క్లీనర్లు 190 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నాదెండ్ల, యడ్లపాడు, రూరల్ మండలాల్లో సాయంత్రం 5 గంటలకే పోలింగ్ ముగిసింది. అర్బన్ పరిధిలోని రెండు బూతుల్లో అదనంగా సుమారు గంటన్నర పాటూ క్యూలో నిల్చుని ఓటేశారు. పోలీసులు పోలింగ్‌కు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియను ట్రైనీ కలెక్టర్ కల్పనాశ్రీ పర్యవేక్షించారు. అర్బన్ పరిధిలో ఓటింగ్‌కు ఆలస్యమైన కారణాలను తెలుసుకున్నారు. చిలకలూరిపేట ఆర్వో ఎస్.నారదముని, స్టేట్ అబ్జర్వర్లు శేషమనిపాండే, ఆర్ గౌతమన్, మైక్రో అబ్జర్వర్ శ్రీహరి, ప్రతాప్ షాహి, ఏఈఆర్వోలు డీవీబీ వరకుమార్, జ్వాలా నరసింహం, అఫ్రిపున్నిసా బేగం పర్యవేక్షించారు. డీఎస్పీ వర్మ, రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, నాదెండ్ల ఎస్సై బలరామ్‌రెడ్డితో పాటూ ఎస్సైలు, బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు.

జయహో జగనన్న



అన్ని వర్గాలకు చేరువైన పార్టీ, అందరి ఇళ్లకు దగ్గరైన పార్టీ వైఎస్సార్ సీపీ. నవరత్న పథకాలతో తమ జీవితాలను సుసంపన్నం చేసిన ముఖ్యమంత్రి జగనన్నకు తామంతా సంఘీభావం తెలుపుతూ పలు గ్రామాల్లో ఆదివారం ఇలా జనమంతా ఒక్కటిగా కదలివచ్చారు. బ్రహ్మనాయుడు చేపట్టిన ఎన్నికల ప్రచారంలో వారంతా హైలెట్‌గా నిలిచారు. జగనన్న-బ్రహ్మన్నలకు జయజయధ్వానాలు చేసుకుంటూ వారంతా ముందుకు కదలి వెళుతూ అందర్నీ ఆకర్షించారు.

–వినుకొండ(నూజెండ్ల)

వైఎస్సార్ సీపీలోకి వినుకొండ మాజీ బీజేపీ నాయకుడు



వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వై-కన్వెన్షన్ హాల్‌లో వినుకొండ పట్టణ బీజేపీ మాజీ అధ్యక్షులు బండి వెంకటేశ్వర్లు వైఎస్సార్ సీపీలోకి చేరారు. పార్టీలోచేరిన ఆయనకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారందరినీ వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులుగా చూస్తామని, రానున్న రోజుల్లో పార్టీలో సముచితస్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊపందుకున్న వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం



నాదెండ్ల: మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్ రావు పాల్గొన్నారు. చందవరంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గొంటు శ్రీనివాస రెడ్డి, తూబాడులో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, గొరిజవోలులో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంజుల వీరారెడ్డి పాల్గొన్నారు. గణపవరంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ వలేటి వెంకటేశ్వర రావు, కౌన్సిలర్లు ఆదంవలి, సాగర్‌బాబు, తులం సుధాకర్, పార్టీ నాయకులు కెల్లంపల్లి సుందరరావు, కాట్రు రమేష్, కాటా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌లకు మద్దతిచ్చి ఫ్యాను గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. అన్ని గ్రామాల్లో ప్రచార కార్యక్రమం ఊపందుకుంది

చీకట్లు పారదోలిన జగనన్న పాలన

- 5 వేల నివాస గృహాల విద్యుత్ సమస్యను పరిష్కరించిన సబ్‌స్టేషన్
- జగనన్న హయాంలోనే వేల్పూరులో రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మాణం
- ఎమ్మెల్యే బ్రహ్మన్న సారథ్యంలో సమస్యకు పరిష్కారం



విద్యుత్ సబ్ స్టేషను

శావల్యాపురం: అప్పట్లో వారందరికీ విద్యుత్ సమస్య వెంటాడుతుండేది. ఎప్పుడు కరెంటు ఉంటుందో, ఎప్పుడు ఉండదో, లో ఓల్టేజీ వంటి సమస్యలు ఆ గ్రామస్తులను వెంటాడేవి. సమస్యను గత పాలకులు పెడచెవిన పెట్టడంతో అలివిగానిదిగా మారింది. 2019లో జగనన్న సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడటం, వినుకొండ నియోజకవర్గం బొల్లా బ్రహ్మనాయుడు చేతిలోకి రావడంతో ఈ సమస్యపై ఆయన దృష్టి సారించారు. సమస్యకు పరిష్కారం సబ్‌స్టేషన్ ఏర్పాటే శరణ్యమని భావన చేశారు. ఇందుకు సంబంధించి స్థల సేకరణ, సబ్ స్టేషన్ ఏర్పాటుకు నిధులు వంటి వాటిపై ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఎట్టకేలకు సమస్యను పరిష్కరించారు. ఆయన ఆధ్వర్యంలో ఇవాళ మండలంలోని వేల్పూరు గ్రామ సమీపాన ఎకరం స్థలంలో రూ.4 కోట్ల వ్యయంతో 33/11 కేవీ సామర్థ్యం కలిగిన విద్యుత్ సబ్ స్టేషను నిర్మాణానికి నోచుకుంది. సేవలూ అందిస్తోంది. ప్రస్తుతం ఈ సబ్ స్టేషన్ నుంచి పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా చేస్తుండటంతో ఎన్నో సంవత్సరాలుగా నెలకొన్న సమస్యకు పరిష్కారం లభించినట్లయింది. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు సారథ్యంలోనే ఈ సమస్యకు పరిష్కారం లభించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.



వేల్పూరు గ్రామంలో విద్యుత్ మీటర్లు- 2 వేలు, వెలమవారిపాలెం-200, గంటావారిపాలెం-460, పోట్లూరు-1100, బొగ్గరం-900 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేయడం వల్ల వీరందరికీ అనధికార విద్యుత్ కోతల నియంత్రణతోపాటు విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీనికితోడు మండలంలోని కారుమంచి, శావల్యాపురం గ్రామాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్లకు అదనపు లోడు భారం తగ్గినట్లయింది. భవిష్యత్‌లో విద్యుత్ అంతరాయాలు వాటిల్లితే ప్రత్యామ్నాయంగా వేల్పూరు నూతన విద్యుత్ సబ్‌స్టేషను పరిధిలో నుంచి మిగిలిన గ్రామాల్లోకి విద్యుత్ సరఫరా ఇచ్చేలా క్షేత్రస్థాయిలో విద్యుత్ అధికారులు పర్యవేక్షణ చేశారు. ఒక్కో సబ్‌స్టేషను పరిధిలో 5 వేల నివాస గృహాలకు అధికారికంగా విద్యుత్ సరఫరాతో పాటు 1500 వ్యవసాయ విద్యుత్ మోటర్లకు సరఫరా చేసే అధునిక సామర్థ్యం కలిగిన యంత్ర పరికరాలు వినియోగించడం విశేషం.

విద్యుత్ కష్టాలు తీరాయి



స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సారథ్యంలో వేల్పూరులో నూతన విద్యుత్ సబ్‌స్టేషను ఏర్పాటు చేయటం చాలా సంతోషం. దీనివల్ల విద్యుత్ కోతలు నియంత్రణతో పాటు విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేయటం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం.

–చెన్నా శివప్రసాదు, గంటావారిపాలెం

జగనన్న పరిపాలనకు నిదర్శనం



వేల్పూరులో విద్యుత్ సబ్ స్టేషను ఏర్పాటు వల్ల ఎన్నో రోజుల సమస్యకు పరిష్కారం లభించింది. రూ.4 కోట్ల వ్యయంతో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సారథ్యంలో ఇది రూపుదాల్చడం శుభపరిణామం. సబ్‌స్టేషన్ ఏర్పాటుతో విద్యుత్ వినియోగదారులకు పారదర్శకంగా సేవలు అందుతున్నాయి. ముఖ్యమంత్రి జగనన్న సుపరిపాలనకు ఇదొక నిదర్శనం.

–ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, ఎంపీపీ, శావల్యాపురం

అభివృద్ధి కావాలంటే వైఎస్సార్ సీపీకి ఓటు వేయండి

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



బ్రహ్మనాయుడుకి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పిలుపునిచ్చారు. వినుకొండ రూరల్ మండలం గోకనకొండ, ఉమ్మడివరం, చెట్టుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ఆయా గ్రామాల ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ 2014 నుంచి 19 వరకు వినుకొండ శాసన సభ్యుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భూకబ్జాలు, రేషన్ మాఫియా, మద్యం మాఫియా, నాసిరకం రోడ్లు వేసి వందల కోట్లు ప్రజాధనం కొల్లగొట్టారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేశామో ప్రజలు గమనించాలన్నారు. నాడు-నేడు నిధుల కింద పాఠశాలల అభివృద్ధి, గ్రామ సచివాలయాల నిర్మాణంతో పాటు వందల కోట్ల సంక్షేమం పథకాల రూపంలో ప్రజలకు మేలు చేకూర్చినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో మండలాన్ని తనదైన శైలిలో అభివృద్ధి చేస్తామన్నారు. పదేళ్ల ఎమ్మెల్యేగా ఉన్న జీవీ ఆంజనేయులు అభివృద్ధి పనులను అడ్డుకోవడం తప్ప ప్రజలకు చేసింది శూన్యమన్నారు. వినుకొండలో మరోసారి వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నరసరావుపేట ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

టీడీపీకి ఓటు వేయాలని బలవంతపు ప్రమాణాలు

ఈపూరు: మండలంలోని కొచ్చెర్ల తండాలో బలవంత గిరిజనులను ప్రలోభపెట్టి బలవంతంగా టీడీపీకి ఓట్లు వేయాలని ఓ వ్యక్తి చేస్తున్న ప్రయత్నాలపై పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఇటీవల కొచ్చెర్ల గ్రామానికి చెందిన ఒక నాయకుడు వైఎస్సార్ పార్టీ నుంచి టీడీపీలోకి చేరారు. అయితే టీడీపీ పార్టీలో తన వ్యక్తిగత పరపతిని పెంచుకునేందుకు గిరిజనులను ప్రలోభాలకు గురిచేస్తూ దేవుడి గుడిలో ప్రమాణాలు చేయిస్తున్నట్లు కొంతమందిని బెదిరించినట్లు కూడా సమాచారం. ఈ విషయం పోలీసులకు తెలియడంతో వారు విచారణ చేపట్టారు. ఎన్నికల అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ముస్లిం రిజర్వేషన్ తొలగింపునకు కూటమి కుట్రలు

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివ నాగ మనోహర్ నాయుడు
- పదో వార్డులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



యడ్లపాడు మండలంలో పర్యటన సాగిస్తున్న కావటి మనోహర్ నాయుడు



పేటలో ప్రచారం చేస్తున్న మనోహర్

చిలకలూరిపేట: ముస్లింల అభ్యున్నతి కోసం మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చలించకుండా 4 శాతం రిజర్వేషన్‌ను కల్పించారని.. దానిని ఎత్తివేసేందుకు ఎన్‌డీఏ కూటమి నేతలు కుట్ర పన్నుతున్నారని వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివ నాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని పదో వార్డు గుర్రాల చావిడి ప్రాంతంలో ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు కరపత్రాలు అందజేసి ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లను వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఐదేళ్లపాటు జనరంజక పాలన అందించిన జగనన్నకు మరోసారి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. అనంతరం వార్డు ప్రజలను ఉద్దేశించి కావటి మాట్లాడుతూ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత వైఎస్సార్‌ది కాగా, దానికి తన సంపూర్ణ మద్దతునిస్తూనే... ఆయన తనయుడు సీఎం జగన్ ముస్లింలకు ఉపముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వంటి రాజకీయ పదవులు సైతం అందించారన్నారు. నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యతను ఇచ్చి ముస్లింల అభ్యున్నతికి మరింత కృషి చేశారన్నారు. అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్‌ను ఎత్తి వేస్తామంటూ ఇప్పటికే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, మరో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారన్నారు. తాజాగా కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అదే అంశాన్ని ప్రస్తావించడం ముస్లింలలో ఆందోళన కలిగిస్తోందన్నారు. పవిత్ర రంజాన్ కానుకగా రాష్ట్రంలోని మసీదుల్లో పనిచేసే ఇమామ్, మౌజన్లకు ప్రభుత్వం రూ.45 కోట్లను ఇచ్చిందని చెప్పారు. హజ్‌యాత్ర కు కేంద్రం ఇవ్వాల్సిన వాటాను ఇవ్వకున్నా వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే భరించి అత్యధిక మంది ముస్లింలకు హజ్‌యాత్రను విజయవంతంగా చేసేలా ప్రోత్సహించిందని వెల్లడించారు. పట్టణ ముస్లిం సామాజికం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రూ.కోటి వెచ్చించి ఇదే వార్డు పరిధిలో ఖబరస్తాన్‌కు రెండు ఎకరాల భూమిని అందించిన విషయాన్ని గుర్తు చేశారు. సీఎం జగన్ పాలనలోనే తొలిసారిగా మున్సిపల్ చైర్మన్ పదవి షేక్ రఫాని, రాష్ట్ర ముస్లిం సంచారజాతులు కార్పొరేషన్ డైరెక్టర్‌గా షేక్ దరియావలికి దక్కి పట్టణ ప్రజలకు వారి సేవల్ని అందించే అవకాశం లభించిందన్నారు. ఎన్‌డీఏ కూటమికి ముస్లింలు తమ ఓటు హక్కుతో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లను వేసి పార్టీ ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ బషీర్ మేస్త్రి, వార్డు ఇన్‌చార్జి సయ్యద్ జమీర్, జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, నాయకులు సయ్యద్ బడే, సయ్యద్ అబ్దుల్లా, షేక్ వలి, ఖాజావలి, షేక్ అబ్దుల్ రౌఫ్, అబ్దుల్ గని, అహమ్మద్, కాలేషా, వలి, సమద్, జీసీయూత్ సభ్యులు, నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జగనన్నను విమర్శించే అర్హత పత్తిపాటికి ఎక్కడుంది?

యడ్లపాడు: టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన బడుగు బలహీన వర్గాల ప్రజలపై దౌర్జన్యాలు.. జాతి సంపద దోపిడీ.. అధికార దుర్వినియోగం.. అభివృద్ధి పేరుతో చందాలంటూ చేసిన దందాలు జనం గుండెల్లో గాయాలై ఇంకా మానలేదని.. ప్రజలు ఇంకా వాటిని మర్చిపోలేదని వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు ఘాటుగా విమర్శించారు. మండలంలోని వంకాయలపాడు, బోయపాలెం గ్రామాలలో ఆదివారం రాత్రి కావటి జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదాతో కలిసి పర్యటించారు. ఇరుగ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికా రు. ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని తెలియజేస్తూ ఇంటింటి ప్రచారం, రోడ్‌షోను కొనసాగించారు. నియోజకవర్గ సీఎం జగన్ ను తమ పార్టీ నేతల్ని పదేపదే అవినీతి పరులంటూ ప్రెస్‌మీట్‌లో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గత టీడీపీలో తన పాలనా తీరును గుర్తు చేసుకుని మాట్లాడాల న్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఘంటా శంకర్, వడ్డేపల్లి నర్సింహరాజు, ఎంపీటీసీ నాజూలా, బింజు బొల్లయ్య, జేసీఎస్ రాచమంటి చింతారావు, మాజీ ఎంపీటీసీ వి.శ్రీనుబాబు, పార్టీ గ్రామ కన్వీనర్లు షేక్ అల్లాబక్షు, హుస్సేన్, నాయకులు షేక్ ఖాదర్‌బాషా, బండారు అనిల్, తమ్మాలూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



శావల్యాపురం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లో జరుగుతున్న బాలికల బాల్‌బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ కార్యదర్శి ఈ.శివశంకర్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ గత నెల 24 శిక్షణ శిబిరాన్ని ప్రారంభించగా క్రీడాకారులు శిక్షణలో మెలకువలను వివరించారు. ఈ శిక్షణ శిబిరాలు రెండు ధపాలుగా నిర్వహిస్తామని అందులో మొదట విడతలో భాగంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లో ఈనెల 15 వరకు రెండవ విడత 30వ తేదీ వరకు గుంటూరులో రెసిడెన్షియల్ కోచింగ్ శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఈ శిక్షణ శిబిరాల్లో 20 మంది బాలికల క్రీడాకారులు ఉదయం 6 నుంచి 10 గంటల శిక్షణ ఇస్తామన్నారు. క్రీడాకారులు ఇలాంటి వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి శావల్యాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన శిక్షణ శిబిరాలు ద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో పోటీల్లో పాల్గొని పతకాలు సాధించినట్లు పాఠశాల పీడీ రాగుల రాధాకృష్ణమూర్తి తెలిపారు.

కూటమి నేతల మాటల్ని ముస్లింలు నమ్మవద్దు

- వైఎస్సార్‌సీపీ మైనార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ముజేఫా
- కోట పంచాయతీలో మైనార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



కోటలో ఇంటింటి ప్రచారంలో వైఎస్సార్ సీపీ మైనార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ముజేఫా

యడ్లపాడు: కూటమి నేతల అసత్యపు మాటల్ని ముస్లిం మైనార్టీలు నమ్మవద్దని వైఎస్సార్ సీపీ యడ్లపాడు మండల మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ముజేఫా చెప్పారు. మండలంలోని కోట గ్రామంలో మైనార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. పార్టీ కరపత్రాలను పంపిణీ చేసి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ముస్లిం మైనార్టీలకు జరిగిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతికి అన్ని విధాల అండగా ఉంటూ వారికి సామాజిక, ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు ప్రోత్సహిస్తున్న వైఎస్సార్ సీపీకి అండగా ఉండాలని పిలుపు నిచ్చారు. రానున్న కాలంలో సంక్షేమ పథకాలతో పాటు అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యత లభించాలన్నా, 4 శాతం రిజర్వేషన్ రద్దు కాకుండా ఉండాలన్నా జగనన్నకు మద్దతుగా ఉండాలన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై వేసి పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన అనిల్‌కుమార్ యాదవ్, కావటి శివనాగమనోహర్ నాయుడుని అఖండా మెజార్టీతో విజయం చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు షేక్ గౌసెసందాని, షేక్ షంషుజుహా, షేక్ జాకీర్, పఠాన్ రెహమాన్, విప్పర్ల కోటయ్య, సయ్యద్ అబ్బాస్, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

ANNEXURE 27
(CHAPTER3, PARA3.5) FORMATS

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

FORMAT C-I

(for Candidate to publish in Newspapsrs,TV)

(As per the judgment dated 28th September,2018,ofHan'bleSupereme court in WP(civil) No,536 of 2011(public Intrest Foundation &Drs.Vs.Union of India &Anr.)

Name and address of Candidate : **KAVATI SIVA NAGA MANOHAR NAIDU,** GUNTUR WEST, GUNTUR

Name of Political Party : Yuvajana Sramika Rythu Congress Party

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ASSEMBLY, ELECTION**

Name of Constituency : **96-CHILAKALURIPET**

I **KAVATI SIVA NAGA MANOHAR NAIDU** a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief Description of offence(s)
01	ARUNDELPET PS	CR NO-103/2012	PENDING TRAIL	188,341,143 IPC
02	LALAPET PS	CR No.146/2012	Ref as Civil Nature	423, 420, 464, IPC R/W 156 (3) Cr.P.C
03	LALAPET PS	CR No.204/2014	ACQUITTED	188 IPC
04	ARUNDELPET PS	CR No.113/2016	WITHDRAWN	143, 341, 188 IPC
05	ARUNDELPET PS	CR No.148/2016	ACQUITTED	143, 341, 188 R/W 34 IPC
06	KROSURU PS	CR No.110/2016	DISPOSED	151 Cr.P.C
07	KROSURU PS	CR No.152/2016	ACQUITTAL	143, 341, R/W 149 IPC
08	KROSURU PS	CR No.243/2018	DISPOSED	151 Cr.P.C
09	KROSURU PS	CR No.300/2018	DISPOSED	151 Cr.P.C

(B) Details about cases of conviction for criminaloffences

Sl No.	Name of Court Date (s) of Order(s)	Description of offence (s) & punishment imposed	Maximum punishment Imposed
01	NIL	NIL	NIL

Sd/- KAVATI SIVA NAGAMANOHAR NAIDU

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలోకి వడియరాజుల కుటుంబాలు



నరసరావుపేట రూరల్: మండలంలోని ఉప్పల పాడు గ్రామానికి చెందిన పది వడియరాజుల కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో వల్లెపు ముత్యాలు, కుంచాల వీరాంజనేయులు, తన్నీరు చిన ఆంజనేయులు, కుంచాల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పార్టీలోను, ప్రభుత్వంలోను అవకాశం కల్పిస్తున్నట్టు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శనివారపు వాసుదేవా రెడ్డి, కనకా పుల్లారెడ్డి, శనివారపు శివారెడ్డి, కొలకమ్ము వెంకటరెడ్డి, శనివారపు పెదనారప రెడ్డి, యన్నం రాధాకృష్ణారెడ్డి సర్పంచ్ వడ్డే వీరాంజనేయులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి బాడ్మింటన్ పోటీలు



నరసరావుపేట ఈస్ట్: శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల ఇండోర్ స్టేడియంలో శనివారం రాత్రి నియోజకవర్గ స్థాయి పురుషుల డబుల్స్ షటిల్ బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్‌లో 40 సంవత్సరాలు పైబడిన విభాగంలో డి.పరమేష్, డాక్టర్ రవికుమార్ టీం ప్రథమ, సుబ్బయ్య, సి.హెచ్.శివ టీం ద్వితీయ స్థానం సాధించారు. ఓపెన్ విభాగంలో ధనుష్, బిట్టు టీం ప్రథమ, డి.కార్తీక్, చక్రీ టీం ద్వితీయ స్థానం సాధించారు.

ఇంజినీర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

అధ్యక్షులుగా కొమ్మసాని, చైర్మన్‌గా శ్రీనివాససింగ్



నరసరావుపేట: నరసరావుపేట ఇంజినీర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం 2024–25 ఏడాదికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆరోసారి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా కొమ్మసాని కమలాకరరెడ్డిని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బొందిలి శ్రీనివాస సింగ్, ముఖ్య కార్యదర్శిగా ఆర్.బ్రహ్మయ్య, కోశాధికారిగా జి.అనిల్, గౌరవ అధ్యక్షులుగా జీపీ రంగయ్య, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎమ్. ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బి.వెంకట నారాయణరావు, ఎం.మణికంఠ, గౌరవ సలహాదారులుగా వి.వేణుగోపాలరావు, సహాయ కార్యదర్శులుగా షేక్ అబ్దుల్ కరీమ్, వై. అనిల్ కుమార్, సాంకేతిక సలహాదారులుగా ఎస్. లక్ష్మీకాంత్‌ని ఎన్నుకున్నారు. అలాగే ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా జీఎం.చంద్రశేఖర్, సి.హెచ్.వెంకటేశ్వరరావు, డి.రాజశేఖర రెడ్డి, ఎస్.అక్షయ్‌కుమార్, టి.వెంకటేశ్వరరావు, టి.కోటిరెడ్డి, ఎస్.నుసి నాగఫణీంద్రరెడ్డి, ఎస్. నరేంద్రరెడ్డిలను ఎన్నుకున్నారు.

వైఎస్సార్ సీపీలోకి వినుకొండ మాజీ బీజేపీ నాయకుడు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వై-కన్వెన్షన్ హాల్‌లో వినుకొండ పట్టణ బీజేపీ మాజీ అధ్యక్షులు బండి వెంకటేశ్వర్లు వైఎస్సార్ సీపీలోకి చేరారు. పార్టీలోచేరిన ఆయనకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారందరినీ వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులుగా చూస్తామని, రానున్న రోజుల్లో పార్టీలో సముచితస్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేరు

- వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- ములకలూరులో ఎన్నికల ప్రచారం



ములకలూరులో ఎన్నికల ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట రూరల్: కుటమి నాయకులు ఎన్ని కుట్రలు చేసినా వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేరని వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని ములకలూరులో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీసీ కాలనీలో నిర్వహించిన ప్రచారంలో డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డిలు పాల్గొని మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి ఐదేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు మరోసారి ప్రజలను మభ్యపెట్టేందుకు అమలు చేయలేని హామీలను మేనిఫెస్టోలో ప్రకటించారని తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని ప్రజలను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రజలు మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రెక్కల కష్టంపై జీవనం సాగించే పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అండగా నిలిచారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందించిందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జె.యేసుదయ, ఎంపీటీసీ మస్తాన్‌వలి, సున్ని, ఆవుల అర్జునరావు, గర్నెపూడి శ్రీమన్, యనమాల ప్రవీణ్ కుమార్, గేరా ప్రమేకుమార్, లింగాల కోటేశ్వరరావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాతను మళ్లీ సీఎం చేసుకుందాం

రొంపిచర్ల: వచ్చే ఎన్నికల్లో సంక్షేమ, అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ఆదరించాలని అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఆదివారం సాయంత్రం సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వర రెడ్డితో కలిసి మండలంలోని వి.రెడిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఎదురేగి గజమాలతో స్వాగతం పలికారు. హారతులు పట్టారు. యువతులు కోలాటం వేస్తూ స్వాగతించారు. ప్రచార రథంపై నుంచి అభివాదం చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. గడపగడపకు ప్రచారం చేశారు. గ్రామానికి చెందిన వనిపెంట గంగిరెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ టి.రంగమ్మ, డాక్టర్ గజ్జల బ్రహ్మరెడ్డి, డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబులురెడ్డి, కోడూరి వెంకటేశ్వరరెడ్డి, బత్తుల రామకృష్ణ, అన్నెం పున్నారెడ్డి, పల్లపు అంజయ్య, గుండాల వెంకటేష్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవరత్నాలు అందాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలి

నరసరావుపేట: పట్టణంలోని పదో వార్డులో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి డాక్టర్ సుస్మితా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకీ వెళ్లి జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధి గురించి వివరిస్తూ నవరత్నాలతో ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాలకు మంచి జరగాలి అంటే మళ్లీ పార్టీని గెలిపించుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలకు ఫ్యాను గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. జిల్లా కోశాధికారి, ఏపీఐఐసీ డైరెక్టర్ కాకుమాను సదాశివరెడ్డి, మాజీ కౌన్సిలర్లు మాగులూరి రమణా రెడ్డి, పూనూరి రమాదేవి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బత్తుల లక్ష్మీ పద్మలత, పావులూరి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీరెడ్డి, జి.నరసింహారెడ్డి, సోమ శేఖరరెడ్డి, జ్యోతి, శేఖర్‌రెడ్డి, అంజమ్మ, తియ్యగూర వీరారెడ్డి, ఎడ్ల అనిల్, డి.శివాజీ రెడ్డి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వానికి మళ్లీ పట్టంకట్టండి

నరసరావుపేట: ఎర్రని ఎండను సైతం లెక్క చేయకుండా ఆదివారం వైఎస్సార్ సీపీ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం రామిరెడ్డిపేటలోని ఇనగంటి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన ఆత్మీయ ఫలహారాన్ని స్వీకరించిన అనంతరం ఇరువురూ 27వ వార్డు నుంచి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు తమను గెలిపించాలని అభ్యర్థించారు. గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమం, అభివృద్ధిని వారికి వివరించారు. ప్రచార రథంపై 28, 29, 30 వార్డుల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గోగుల శంకరమ్మ, షేక్ రెహమాన్, కారుమంచి మీరావలి, వంకా శ్రీనివాసరెడ్డి, కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, స్వర్ణ పెదరామిరెడ్డి, న్యాయవాది కట్టానారపరెడ్డి, గోగుల మనోహర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గోపిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే యర్రం



ప్రచారంలో ఓటర్లకు కరపత్రం అందజేస్తున్న డాక్టర్ సుష్మితా రెడ్డి

శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

శావల్యాపురం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లో జరుగుతున్న బాలికల బాల్‌బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ కార్యదర్శి ఈ.శివశంకర్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ గత నెల 24 శిక్షణ శిబిరాన్ని ప్రారంభించగా క్రీడాకారులు శిక్షణలో మెలకువలను వివరించారు. ఈ శిక్షణ శిబిరాలు రెండు దఫాలుగా నిర్వహిస్తామని అందులో మొదట విడతలో భాగంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లో ఈనెల 15 వరకు రెండవ విడత 30వ తేదీ వరకు గుంటూరులో రెసిడెన్షియల్ కోచింగ్ శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఈ శిక్షణ శిబిరాల్లో 20 మంది బాలికల క్రీడాకారులు ఉదయం 6 నుంచి 10 గంటల శిక్షణ ఇస్తామన్నారు. క్రీడాకారులు ఇలాంటి వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి శావల్యాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన శిక్షణ శిబిరాలు ద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో పోటీల్లో పాల్గొని పతకాలు సాధించినట్లు పాఠశాల పీడీ రాగుల రాధాకృష్ణమూర్తి తెలిపారు.

ఓటుహక్కు వినియోగించుకున్న ఎన్నికల సిబ్బంది

ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఆర్ఓ



ఎస్ఎస్ఎన్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ వేస్తున్న మహిళా ఉద్యోగి



ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్న ఉద్యోగులు



ఓటు వేసేందుకు తరలివచ్చిన మహిళా ఉద్యోగులు

నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనే ఎన్నికల అధికారులకు కల్పించిన పోస్టల్ బ్యాలెట్ దాఖలు ప్రక్రియ ఆదివారం ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో నిర్వహించారు. ఆదివారం నుంచి మూడురోజుల పాటు జరగనున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో తొలిరోజు పీఓలు, ఏపీఓలు దాఖలు చేసే అవకాశం కల్పించారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన ప్రక్రియ సాయంత్రం వరకు కొనసాగింది. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. మరికొన్ని పోలింగ్ బూత్‌ల సంఖ్య పెంచి సరైన సమయానికి ఉద్యోగులు అందరూ ఓటుహక్కును వినియోగించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎల్.శివశంకర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో పి.సరోజని, ఏపీవో సి.రవిచంద్రారెడ్డి, ఏర్పాట్లు, ఓటింగ్ తీరును పరిశీలించారు. అధికారులకు, ఓటర్లకు జిల్లా ఎన్నికల అధికారి పలు సూచనలు చేశారు. డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ బందోబస్తును పర్యవేక్షించారు.

నేడు డాక్టర్ గోపిరెడ్డి పర్యటన ఇలా...

నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం నియోజకవర్గంలోని పలు ప్రదేశాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 7.30కు రొంపిచర్ల మండలంలోని అలవాల, అచ్చయ్యపాలెం, తురుమెళ్లి గ్రామాలు, సాయంత్రం 4.30కు నరసరావుపేట మండలంలోని ఇసప్పాలెం, ములకలూరు, అగ్రహారం, పమిడిపాడు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తారు. అలాగే ఆయన సతీమణి డాక్టర్ గోపిరెడ్డి సుష్మిత నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ, పట్టణంలోని పలు ప్రదేశాల్లో సాయంత్రం 5.30కు వైద్యబృందం ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.

టీడీపీకి ఓటు వేయాలని బలవంతపు ప్రమాణాలు

ఈపూరు: మండలంలోని కొచ్చెర్ల తండాలో బలవంత గిరిజనులను ప్రలోభపెట్టి బలవంతంగా టీడీపీకి ఓట్లు వేయాలని ఓ వ్యక్తి చేస్తున్న ప్రయత్నాలపై పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఇటీవల కొచ్చెర్ల గ్రామానికి చెందిన ఒక నాయకుడు వైఎస్సార్ పార్టీ నుంచి టీడీపీలోకి చేరారు. అయితే టీడీపీ పార్టీలో తన వ్యక్తిగత పరపతిని పెంచుకునేందుకు గిరిజనులను ప్రలోభాలకు గురిచేస్తూ దేవుడి గుడిలో ప్రమాణాలు చేయిస్తున్నట్లు కొంత మందిని బెదిరించినట్లు కూడా సమాచారం.

జగనన్నతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన

నరసరావుపేట రూరల్: సీఎం జగనన్నతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని ప్రజలు ఆయన్ను ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. మండలంలోని ఇక్కుర్రు గ్రామంలో ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ పదముత్తం చిట్టిబాబు, ఎంపీపీ మూరబోయిన సుబ్బాయమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తన్నీరు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ వెంకటప్పారెడ్డి, మూరే రవీంద్రారెడ్డి, సర్పంచ్ యంపరాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ యంపరాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదలు, దళితుల ఆర్థికాభివృద్ధికి దోహదం చేశాయని తెలిపారు. ప్రతి ఇంటికీ మేలు చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు.



ఇక్కుర్రులో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ చిట్టిబాబు, పార్టీ నాయకులు

రెడ్డి సామాజికవర్గం తోడ్పాటు అందివ్వాలి

ఓసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు కరుణాకరరెడ్డి

నరసరావుపేట: వైఎస్సార్ సీపీకి రెడ్డి సామాజిక వర్గం పూర్తి అండగా నిలబడాలని ఓసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకరరెడ్డి కోరారు. ఆదివారం స్థానిక రెడ్డి భవన్‌లో రెడ్లసంఘ నాయకులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు వ్యతిరేక శక్తులు ఏకమైన సందర్భంలో రెడ్లు అండగా నిలబడి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు సహకరించాలన్నారు. టీడీపీ నాయకులు రెడ్లను విభజించి ఐక్యతకు గండి కొట్టి పార్టీకి దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. రెడ్డి ప్రజాప్రతినిధులను పార్టీలో చేర్చుకొని టిక్కెట్లు ఇచ్చారన్నారు. బీజేపీ నాయకురాలు పురంధేశ్వరి కొన్ని పత్రికలతో కలిసి ఐఏఎస్, ఐపీఎస్ పదవుల్లో అధికంగా రెడ్లు ఉన్నారంటూ వారిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిందన్నారు. గత ఎన్నికల్లో రెడ్డి వర్గానికి సీట్లు, పదవులు ఇవ్వకుండా వేధించారన్నారు. చంద్రబాబు అధికారంలో ఉండగా 100 మంది రెడ్లు హత్యకు గురయ్యారన్నారు. ఫ్యాక్షనిజాన్ని ప్రోత్సహించి రెడ్లమధ్యనే విబేధాలు సృష్టించి ఆర్థికంగా, రాజకీయంగా అణగద్రొక్కేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సామాజిక న్యాయంతో అన్నీ కులాలకు న్యాయం చేస్తున్న సీఎం జగన్‌ను మరోసారి రాష్ట్రానికి సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత రెడ్లపై ఉందన్నారు. రెడ్డి జేఏసీ గౌరవాధ్యక్షుడు పొలిమేర వెంకట రెడ్డి, నాయకులు బోడె సైదులు రెడ్డి, దుద్దుకుంట వెంకట రామిరెడ్డి, పుల్లారెడ్డి, శేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కరుణాకరరెడ్డి

పేటలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

నాదెండ్ల: గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. చిలకలూరి పేట నియోజకవర్గ పరిధిలో మూడు రోజులు పాటూ జరిగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో 2324 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. తొలిరోజు ఆదివారం పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు, మైక్రో అబ్జర్వర్లు 1489 మందికి గాను 1219 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. రెండో రోజు సోమవారం పోలీసులు, ఇతర జిల్లాల్లో విధులు నిర్వహించే వారు 645 మంది, మూడో రోజు మంగళవారం అత్యవసర సర్వీసులు, డ్రైవర్లు, ఫోటో కెమెరామెన్లు, క్లీనర్లు 190 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నాదెండ్ల, యడ్లపాడు, రూరల్ మండలాల్లో సాయంత్రం 5 గంటలకే పోలింగ్ ముగిసింది. అర్బన్ పరిధిలోని రెండు బూతుల్లో అదనంగా సుమారు గంటన్నర పాటూ క్యూలో నిల్చుని ఓటేశారు. పోలీసులు పోలింగ్‌కు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియను ట్రైనీ కలెక్టర్ కల్పనాశ్రీ పర్యవేక్షించారు. చిలకలూరిపేట ఆర్వో ఎన్.నారదముని, స్టేట్ అబ్జర్వర్లు శేషమనిపాండే, ఆర్ గౌతమన్, మైక్రో అబ్జర్వర్ శ్రీహరి, ప్రతాప్ షాహి, ఏఈఆర్వోలు డీవీబీ వరకుమార్, జ్వాలా నరసింహం, అఫ్రిపున్నిసా బేగం పర్యవేక్షించారు.

ANNEXURE 27
(CHAPTER3, PARA3.5) FORMATS

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

FORMAT C-I

(for Candidate to publish in Newspapsrs,TV)

(As per the judgment dated 28th September,2018,ofHan'bleSupereme court in WP(civil) No,536 of 2011(public Intrest Foundation &Drs.Vs.Union of India &Anr.)

Name and address of Candidate : **KAVATI SIVA NAGA MANOHAR NAIDU, GUNTUR WEST, GUNTUR**

Name of Political Party : **Yuvajana Sramika Rythu Congress Party**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ASSEMBLY, ELECTION**

Name of Constituency : **96-CHILAKALURIPET**

I **KAVATI SIVA NAGA MANOHAR NAIDU** a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief Description of offence(s)
01	ARUNDELPET PS	CR NO-103/2012	PENDING TRAIL	188,341,143 IPC
02	LALAPET PS	CR No.146/2012	Ref as Civil Nature	423, 420, 464, IPC R/W 156 (3) Cr.P.C
03	LALAPET PS	CR No.204/2014	ACQUITTED	188 IPC
04	ARUNDELPET PS	CR No.113/2016	WITHDRAWN	143, 341, 188 IPC
05	ARUNDELPET PS	CR No.148/2016	ACQUITTED	143, 341, 188 R/W 34 IPC
06	KROSURU PS	CR No.110/2016	DISPOSED	151 Cr.P.C
07	KROSURU PS	CR No.152/2016	ACQUITTAL	143, 341, R/W 149 IPC
08	KROSURU PS	CR No.243/2018	DISPOSED	151 Cr.P.C
09	KROSURU PS	CR No.300/2018	DISPOSED	151 Cr.P.C

(B) Details about cases of conviction for criminaloffences

Sl No.	Name of Court Date (s) of Order(s)	Description of offence (s) & punishment imposed	Maximum punishment Imposed
01	NIL	NIL	NIL

Sd/- KAVATI SIVA NAGAMANOHAR NAIDU